జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శుక్రవారం
27-02-2026
జిల్లా వార్తలు
WWW. DASHANEWS. COM

# నేర పరిశోధనలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం





- వరంగల్ సిప్
- ఎనిమిది నెలలు శిక్షణ కాలాన్ని పూర్తి చేసిన జాగిలాలు

**దశ, హనుమకొండ:** నేర పరిశోధనలో పోలీస్ జాగిలాలు కీలకంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజేన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎనిమిడి నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న బీగల్ జాతి చెందిన భైరవ్, విరాట్ జాగిలాలు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తమ సేవలందించేందుకు నూతనంగా విధుల్లోకి చేరిన నూతన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ పోలీస్ జాగిలాల హ్యాండ్లర్లు కుమార స్వామి (భైరవ్ హ్యాండ్లర్), సాంబయ్య (విరాట్ హ్యాండ్లర్) లను జాగిలాల పనితీరును అడిగితేలుసుకున్నారు. అనంతరం శిక్షణ కాలంలో జాగిలాలకు నిర్వహించిన క్లిష్టతరమైన పరీక్షల్లో ఉత్తమంగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన భైరవ్ జాగిలానికి సిపి మెడల్ అలంకరించి హ్యాంగ్లర్లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నూతన జాగిలాలు ప్రేలుడు పదార్థాలను సులభంగా పసిగడితాయని. ఈ శునకాలు చూడటానికి చిన్న అకారంలోవున్న పెద్ద జాగిలాలు వెళ్ళలేని ప్రదేశాలు, మార్గాల్లో ఈ జాగిలాలు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తుస్తాయని, ముఖ్యంగా విమానాల్లో ప్రయాణికుల సామాను భద్రపర్చే క్యాబిన్లల్లో కార్ల క్రిందకు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తించడం ఈ జాగిలాల ప్రత్యేకతని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ఈ పోలీస్ జాగిలాల ద్వారా గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నో కేసుల్లో నిందితులను గుర్తించడంతో పాటు మత్తు పదార్థాలను గుర్తించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు శ్రీనివాస్,రవి,ఏసిపి సురేంద్ర,ఆపరేషన్స్ అర్.ఐ సింహచలం శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ప్రభాకర్ పాల్గోన్నారు.

## మహిళల పొదుపు సంఘం సమావేశ మందిరం కు భూమి పూజ



**దశ, నడిగూడెం :** కరివిరాల గ్రామ పంచాయతీ నందు వీ ఓ బిల్డింగ్ (పొదుపు మహిళా బృంద సమావేశ మందిరం గ్రామ సర్పంచ్ మా రోజు పార్వతమ్మ భూమి పూజ కార్యక్రమం ను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమనికి పంచాయతీ రాజ్ ఎ ఈ లావణ్య వెలుగు సి సి మహేష్ . ఉపసర్పంచ్ కృష్ణ రెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ సంఘ బంధం అధ్యక్షులు రానబోతు పద్మ, జనీబేగం మంగమ్మ . సురేందర్ రెడ్డి పాతకోట్ల రవి మిడిదోడ్డి శ్రీను పిల్డ్ అసిస్టెంట్ ఉష గ్రామ కార్యదర్శి అన్వర్ పాషా గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా కలెక్టర్‌గా అంకిత్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టిన దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భద్రాద్రి జిల్లాకు నూతన కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అంకిత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్న ఆయనను తాజా బదిలీలలో భాగంగా ఈ జిల్లాకు నియమించారు. ఇప్పటి వరకు భద్రాద్రి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన జితేష్ వి పాటిల్‌కు బదిలీ ఇవ్వడంతో ఆయన స్థానంలో అంకిత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



**దశ, వర్ధన్నపేట:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ గోపాల్పూర్ దేవరాజ్ కాలనీ వాస్తవ్యులు దూలం పరమేష్ గౌడ్ మేనకోడలు చి= రుచిత పవన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. అనంతరం 55వ డివిజన్ పరిధిలోని నక్షత్ర కాలనీ అధ్యక్షుడు వల్లాల సదానందం గౌడ్ కుమారుడు సిద్ధార్థ గౌడ్ నవ్య గౌడ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే నాగరాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కేఆర్ కృష్ణమూర్తి చింత రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలపురం లో పీఎంజేజేబివై చెక్కుల అందజేత




**దశ, నడిగూడెం :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ లను సద్వినియోగం చేసుకవాలని సూర్యాపేట జిల్లా లీడ్ మేనేజర్ ఎల్ ఎం డి నాగ ప్రసాద్, అన్నారు.గురువారం నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో 2 కుటుంబాలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజనపి ఎమ్ జె జె బి వై ద్వారా మంజూరైన 2లక్షల రూపాయల విలువైన 2 చెక్కులను నామినీలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వేల్పుల సోమయ్య, టీజీబీ నడిగూడెం మేనేజర్ ముత్తినేని అనూష,ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్,వీవోఏ లు,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ,ఉదయ్,కోటేశ్వరరావు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ నందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**దశ, పరకాల:** గురువారం పరకాల వ్యవసాయ మార్కెట్ యందు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి మరియు 5000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సి సి రోడ్డు నిర్మాణ పనులకు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం కోసం ఆర్ఓ ప్లాంట్,గోదాం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ అధికారులు, వ్యాపారవేత్తలు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్ని రంగాలలో మండలాన్ని అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**దశ, మునగాల :** మునగాల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గణపవరం గ్రామం నుండి మునగాల వరకు పది కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రహదారిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తుందని, రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు అందించి, ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేద ప్రజల ఆకలి తీర్చి వారి కడుపు నింపుతుందన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో సాగర్ ఆయకట్టు కింద ప్రతి ఎకరాకు సాగు నీళ్లు అందించి రాష్ట్ర రైతాంగానికి అన్ని రకాలుగా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య





**దశ, హనుమకొండ:** బాలసముద్రం, ఏకశిలాపార్కు సమీపంలోని శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ద్విపుష్కర ప్రయుక్త పట్టాభిషేకోత్సవాత్మక పంచాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన పుష్పయాగ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావన పెరుగుతాయన్నారు. శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ ఉత్సవాలను తరతరాలకు నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, ఆలయ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్వాతి, ఉమా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.



## హమాలీ కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి

- సివిల్ సప్లయిస్ అధికారికి సమస్యలు వివరించిన సిపిఐ బృందం

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా పరిధిలోని సివిల్ సప్లయిస్ విభాగం, వేర్‌హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా నేతృత్వంలో జిల్లా సివిల్ సప్లయిస్ అడిషనల్ మేనేజర్ మహేష్‌కు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గోడౌన్లలో కార్మికులకు కనీస సౌకర్యాలైన రెస్ట్ షెల్టర్లు సైకిల్ షెడ్లు మరుగుదొడ్లు లేక హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లను వెంటనే పెంచాలని కోరామని తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి వీటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సాబీర్ పాషా తెలిపారు. సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఆందోళనలు చేపడతామని అవసరమైతే సమ్మె బాట పడతామని తెలిపారు. ప్రతినిధి బృందంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్‌తో పాటు హమాలీ కార్మిక సంఘం నాయకులు రాములు, రమణయ్య, దాము, సూరయ్య తదితరులు ఉన్నారు.

## హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపులు.. కలకలం

**దశ, హనుమకొండ:** హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని కోర్టుకు బాంబు బెదిరింపులు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కూడా పలుమార్లు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. ఈ రోజు కూడా వచ్చిన సమాచారం మేరకు అప్రమత్తమైన పోలీసులు వెంటనే కోర్టు భవనంలో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు పంపించారు. సుబేదారి పోలీసులు కోర్టుకు చేరుకుని భద్రతా చర్యలు చేపట్టారు. బాంబు స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో కోర్టు ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. ఏదైనా అనుమానాస్పద వస్తువు ఉందా అనే దానిపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తులపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

